“ఎవరైతే తీర్పు దినము యొక్క శిక్షల నుండి అల్లాహ్ చేత రక్షించబడుటను ఇష్టపడతాడో, అతడు తన వద్ద అప్పు తీసుకుని, (వాస్తవంగా) దానిని తీర్చలేక పోతున్న వ్యక్తికి మరింత సమయం ఇవ్వడం ద్వారా లేదా ఇచ్చిన అప్పు నుండి కొంత తగ్గించడం ద్వారా అతనికి ఉపశమనం కలిగించాలి.”

అబూ ఖతాదా (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : ఒకసారి అబూ ఖతాదా (ర) తన వద్ద అప్పు తీసుకుని తనను తప్పించుకుని తిరుగుతున్న ఒక వ్యక్తిని వెతుకుతూ వెళ్ళి, చివరికి అతడిని కలిసినారు. అతడు: “నేను దివాళా తీసాను (మీ అప్పు తీర్చటానికి నా వద్ద ఏమీ లేదు) అన్నాడు. దానికి అబూ ఖతాదా “అల్లాహ్ సాక్షిగా చెప్పు, నీవు నిజంగా దివాలా తీసావా?” అని ప్రశ్నించారు. ఆ వ్యక్తి “అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను” అన్నాడు. అపుడు అబూ ఖతాదా (ర) అన్నారు “నిశ్చయంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “ఎవరైతే తీర్పు దినము యొక్క శిక్షల నుండి అల్లాహ్ చేత రక్షించబడుటను ఇష్టపడతాడో, అతడు తన వద్ద అప్పు తీసుకుని, (వాస్తవంగా) దానిని
తీర్చలేక పోతున్న వ్యక్తికి మరింత సమయం ఇవ్వడం ద్వారా లేదా ఇచ్చిన అప్పు నుండి
కొంత తగ్గించడం ద్వారా అతనికి ఉపశమనం కలిగించాలి.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

అబూ ఖతాదా (రదియల్లాహు అన్హు) తన నుండి అప్పు తీసుకుని తప్పించుకుని తిరుగుతున్న ఒక వ్యక్తి కొరకు వెతక సాగినారు. చివరికి అతడిని కలిసినారు. అప్పు తీసుకున్న ఆ వ్యక్తి ఇలా అన్నాడు: “నేను దివాలా తీసినాను, నా దగ్గర మీ అప్పు తీర్చడానికి డబ్బు లేదు.” అబూ ఖతాదా (రదియల్లాహు అన్హు) ఆ వ్యక్తిని ‘తన దగ్గర డబ్బు లేదు’ అని అల్లాహ్ పై ఒట్టు వేసి చెప్పమన్నారు. ఆ వ్యక్తి ‘తాను నిజం పలుకుతున్నాను’ అని అల్లాహ్ పై ఒట్టు వేసి చెప్పినాడు. అపుడు అబూ ఖతాదా (రదియల్లాహు అన్హు) ‘తాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతూ ఉండగా విన్నాను అని ఇలా అన్నారు: పునరుత్థాన దినము యొక్క బాధలు, కష్టాలు మరియు భయానక స్థితి నుండి అల్లాహ్ తనను రక్షిస్తాడని ఎవరైతే సంతోషంగా, ఉల్లాసంగా ఉన్నారో; అతడు తన వద్ద అప్పు తీసుకుని తీర్చలేకపోతున్న వానికి మరింత గడువునివ్వడం ద్వారా, లేక ఇచ్చిన అప్పులో కొంత భాగాన్ని రద్దు చేయడం ద్వారా, లేక పూర్తిగా అప్పునే రద్దు చేయడం ద్వారా అతనికి ఉపశమనం కలిగించాలి.

http://www.sunnah.global/hadeeth/te/show/4195